విషయము నెం: 170      రి.క.నెం.18/90/ఎల్2

విషయము:- నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం - కనపాక అయ్యన్నపేట లేఔట్ స్థలములకు తాత్కాలిక ధర నిశ్చయము - ధృవీకరణ - గురించి.

..

కనపాక అయ్యన్నపేట లేఔట్‌లో రూ.58.35 లక్షల వ్యయముతో సు.78.85 ఎ. విస్తీర్ణము గల భూమి నగరాభివృద్ధి సంస్థ వారిచే అధిగ్రహణము చేయబడినది. అట్టి అధిగ్రహణము చేయబడిన భూమికి విస్తృతమైన లేఔటు తయారు చేయబడినది. ఆ ప్రాంతము ను సమాంగముననుసరించి స్థలములు/గృహములు రూపములో ఫేజుల ప్రకారము అభివృద్ధి పరచుటకు ప్రతిపాదించబడినది. మొత్తము అమ్మకము చేయ బడు స్థలము విస్తీర్ణము 2,35,022 చ.గ. కాగా లేఔటులో 147 అధికాదాయముగల స్థలములు, 283 మధ్యతరగతి-II ఆదాయ గృహములు, 444 మధ్యతరగతి-I ఆదాయ గృహములు రూపొందించబడినవి.

కనపాక అయ్యన్నపేట మొదటి ఫేజులో 26 అధికాదాయ స్థలములు, 65 మధ్యతరగతి-II ఆదాయ స్థలములు, 55 మధ్యతరగతి-I ఆదాయస్థలములు కేటాయింపునిమిత్తము గుర్తింపబడినవి, మరియు అర్హులైన దరఖాస్తుదారులకు కేటాయించబడినవి. మధ్యతరగతి-I మరియు II స్థలములకు చ.గ. 1కి రూ.135/- చొప్పున, అధికాదాయ వర్గమునకు చ.గ. 1కి రూ.150/- చొప్పున వాణిజ్య స్థలముకు చ.గ. 1కి రూ.200/- చొప్పున తాత్కాలిక ధర నిశ్చయింపబడినది. తాత్కాలిక ధర నిశ్చయించునపుడు భూమి ధర, అభివృద్ధి సుంకము, భూమి ధరపై వడ్డీ, సగము కాలమునకు అభివృద్ధి సుంకము మరియు పరిపాలనా ఖర్చులు పరిగణనలోనికి తీసికొనబడినవి.

కనపాక అయ్యన్నపేట ఫేజు-I లేఔటులో గుర్తింపబడిన స్థలముల వివరములు దిగువనీయబడినవి.

| వర్గము | స్థలముల సంఖ్య | ప్రతి స్థలము విస్తీర్ణము చ.గ.లలో | చ.గజమునకు తాత్కాలిక ధర. రూ. |
|---|---|---|---|
| అధికాదాయము | 26 | 444.44 | 150/- |
| మధ్యతరగతి ఆదాయము II | 65 | 289 | 135/- |
| మధ్యతరగతి ఆదాయము I | 55 | 167 | 135/- |

కనపాక అయ్యన్నపేట ఫేజు-I లో తాత్కాలిక ధరను పై విధముగా నిర్ణయించుటకు ఆమోదమునకు, ఆలేఔటులో స్థలములు కేటాయింపునకై గుర్తించి తాత్కాలిక ధరను బోర్డు ఆమోదమునకు ముందుగా తీసుకొన్న చర్యను ధృవీకరించుటకు విషయము బోర్డు ముందుంచ బడినది.

విషయము నెం॰ 170        ఆమోదించి ఖరారుచేయడమైనది॰